క్లుప్తంగా

20న ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

భువనగిరిటౌన్ : పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరు కోసం దశల వారి ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 20న ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కె. వెంకట్, యం అడివయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లేపల్లి స్వామి, కొత్త లలిత, బలుగురు అంజయ్య, రంగ సంతోష్, పాండాల శ్రీహరి ఉన్నారు.

ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు : ప్రభుత్వ ఆస్పత్రుల్లో సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) నాయకులు విమర్శించారు. గురువారం సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆలేరు సీహెచ్‌సీ ఎదుట వారు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోగులకు బెడ్లు సరిపోనందున ఆలేరు సీహెచ్‌సీని వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేసేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగో మహాసభ జయప్రదం చేయాలని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాయ కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోములు ప్రసాదు, కొత్తపెల్లి వెంకటేష్, అల్లోచ్ రాజు, వేమల సుశీల, దాసరి కలమ్మ, పోకల బాలరాజ్, మామిడాల వెంకటేష్, పుచ్చుల శ్రీహరి, పి వెంకట్ స్వామి ఉన్నారు.

మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు : ఫార్మసిస్టులు లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారిపై ఆ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఫార్మాసిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అజిత్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఫార్మసి విద్యను చదివిన వారు మాత్రమే ఔషదాలను ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఈ నియమాన్ని తుంగలో తొక్కి ఫార్మసిస్టు కాని వాళ్లు మందులు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. మెడికల్ షాపులలో ఫార్మాసిస్టు ఉంటేనే మందులు కొనుగోలు చేయాలని ప్రజలను కోరారు. ఫార్మసి చదివిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కకుండా పోతున్నాయని తెలిపారు.

పీఏసీఎస్‌లో విచారణ

గుండాల : ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పెట్రోల్ బంక్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఆ సంఘం డైరెక్టర్లు సంగి బాల కొమురయ్య, చాడ పెంటమ్మలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లింగాల భిక్షం గౌడ్ తప్పుడు ఎంబీలు, బిల్లులు చేయించి సుమారు రూ.40 లక్షలు డ్రా చేశారని, మరో రూ.26 లక్షలకు ఎంబీ చేయించి నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని దరఖాస్తులో పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణంలో జరిగిన అవినీతిని వెలికి తీసి రికవరీ చేయాలని ఫిర్యాదు చేయగా కలెక్టర్, డీసీఓ ఆదేశాల మేరకు గురువారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ వి.రామనర్సయ్య విచారణ చేపట్టారు. విచారణ చేపట్టి నివేదికను కలెక్టర్, డీసీఓకు అందజేస్తానని తెలిపారు.





గుంతల రోడ్డుతో అవస్థలు

ఆత్మకూరు(ఎం) : కప్రాయపల్లి నుంచి ఆత్మకూరు(ఎం) వరకు భువనగిరి-మోత్కూరు ప్రధాన బీటీ రోడ్డు గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు పడ్డ బీటీ రోడ్డుపై ప్రయాణించలేమంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల నుంచి రోడ్డు పరిస్థితి ఇదే విధంగానే ఉంది. తాత్కాలింగా మట్టిని పోస్తే వానకు కొట్టుకుపోయి యథావిధిగా ఉంటుంది



లక్ష్మాపురం-కొత్తగూడెం గ్రామాల మధ్య నిర్మించిన సీసీరోడ్డు



సీసీరోడ్డు నిర్మించక ముందు రహదారి

తీరిన దారి కష్టాలు

రామన్నపేట : మండలంలోని కొత్తగూడెం గ్రామప్రజలకు రోడ్డు కష్టాలు తీరాయి. రెండు గ్రామాల మధ్య 1.10కి.మీ రోడ్డు పూర్తిగా ఇరుకుగా మారి గుంతలమయమై కంపచెట్లతో మూసుకు పోయింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సీఆర్ఆర్ గ్రాంట్ నుంచి రోడ్డు నిర్మాణానికి రూ. కోటీ మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో సీసీరోడ్డును నిర్మించారు. ఇటీవల పనులు పూర్తయి ఉపయోగంలోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులు



యాదగిరిగుట్ట : విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శోభారాణి



బొమ్మలరామారం : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట : ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించిన సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా స్థాయి పోటీల్లో తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శోభారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ నుంచి ఆకుల సాత్విక, బానోతు అమూల్య, గుంటి ప్రణతి, బానోత్ శివరాజ్‌లు మోడల్ స్కూల్ నుంచి కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా ముష్కల్ పట్టణంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున ఆడే కబడ్డీ జట్టులో పాల్గొంటారని తెలిపారు.

బొమ్మలరామారం : జిల్లా స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీల్లో మండలంలోని మర్యాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మోటకొండూరు జెడ్పీ హై స్కూల్‌లో 16, 17 తేదిల్లో నిర్వహించిన అండర్ 17 ఖో ఖో బాలికల విభాగంలో, అండర్ 14 విభాగంలో మర్యాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందారు. అండర్ 17 బాలుర విభాగంలో ఖోఖోలో ద్వితీయ స్థానంలో గెలుపొందారు. హై స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంఈఓ రోజారాణి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పగిడిపల్లి నిర్మల జ్యోతి విజేతలకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సిద్దులు, స్వరూప రాణి, రాజు, గోపాల్, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, సుష్మ, మంజుల, భవాని ఇందిర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ఆలేరు: విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు గురువారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథక అమలు తీరును ఆయన తనిఖీ చేశారు. ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంటశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. నాణ్యమైన కూరగాయాలను ఉపయోగించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆయన విద్యార్థినులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు. పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



అడ్డగూడూరు : ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి శ్రీను ఇటీవల మృతి చెందాడు. మృతుడి భార్య చిప్పలపల్లి రామానుజమ్మ ఎస్ఎస్సీ 2003బ్యాచ్ స్నేహితులు సోమవారం రూ.30 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడతూ భవిష్యత్‌లో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో స్నేహితలు రేఖ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురంలో ఇటీవల మృతిచెందిన చెందిన చౌడబోయిన మల్లయ్య, వడ్ల రవి కుటుంబాలను గురువారం మాజీ సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన నర్సయ్య, ఆంజనేయులు, మల్లేష్, మహేందర్, ఐలయ్య, నర్సయ్య, అంజయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

రాజాపేట : మండలంలోని కాలోపల్లి గ్రామానికి చెందిన చేర్యాల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఇంజన్ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5వేల నగదును ఫౌండేషన్ నిర్వాహకుడు ఇంజన్ నరేష్ బాధిత కుటుంబానికి అందజేసి తమ వంతు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో పాండు, శ్రీరాములు, స్టీవెన్ పాల్గొన్నారు.

జీఎస్టీ పేరుతో అధిక భారం మోపుతున్న ప్రభుత్వాలు

భువనగిరిటౌన్ : జీఎస్టీ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్లెక్సీ దుకాణదారులపై అధిక భారం మోపుతున్నాయని ఫ్లెక్సీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కస్తూరి పాండు తెలిపారు. గురువారంజిల్లా ఫ్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ స్థానిక ఎల్లమ్మ గుడి దగ్గర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ముడి సరుకుల ధరలు పెరిగిన కారణంగా మా అసోసియేషన్ తరఫున ధరలను పెంచుతున్నామని తెలిపారు. దీనికి కస్టమర్లు గమనించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఖదీర్, రాజు, కుమార్, గౌరవ అధ్యక్షుడు టప్పు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు జగన్నాథం, గౌరవ అధ్యక్షుడు వేణు ప్రసాద్ గారు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, సత్యనారాయణ ఉన్నారు.

ప్రజలంతా సేవాభావంతో ఉండాలి



భువనగిరి : పెద్దచెరువు వద్ద చెత్తను తొలగిస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు : శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న నాయకులు

భువనగిరి : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పెద్ద చెరువు వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరువు వద్ద ఉన్న చెత్తను తొలగించారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో నిర్వమించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనారాయణ, వైజయంతి, కృష్ణాచారి,శ్రవణ్‌కుమార్, మల్లికార్జున్, వెంకటేష్, రమేష్, రాజు, ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో విద్యార్థులకు సేవా పక్షం-2025 కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా సేవా పక్షం కో కన్వీనర్ మాధురి, పట్టణ కన్వీనర్ సతీష్, సత్యలక్ష్మీ, మల్లికార్జున్, వైజయంతి, నరేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామంలో గురువారం మోదీ జన్మదిన పక్షోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో దేవాలయాలు, ప్రభుత్వ పాఠశాల, పబ్లిక్ స్థలాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు యాట శ్రీనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన సేవాపక్షం-2025లో భాగంగా మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో గురువారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు బూత్ అధ్యక్షుడు ఇటికాల దామోదర్‌రెడ్డి, నాయకులు మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని గురువారం సేవా పక్ష భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక శివాలయం ఆవరణను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు ఇంద్రారెడ్డి, బందారు సత్యనారాయణ, నరేష్, రాంబాబు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఇంచార్జీ ఆకుల సైదులు, కేంద్రం ప్రభారీ శత్రు నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేసి, అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, యాట పెంటయ్య, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాంద్‌పాషా, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాజాపేట : భారతీయ జనతా పార్టీ రాజాపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు దాచేపల్లి రాజు, పట్టణ శాఖ అధ్యక్షుడు సాధనబోయిన శంకర్, సేవ పక్షం కన్వీనర్ బూర్గు శేఖర్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల ప్రాథమిక వైద్య కేంద్రంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం బీజేపీ శ్రేణులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వినోద్ నాయక్, ఈశ్వర్‌గౌడ్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, చీర గణేష్, గుండ్ల గోపాల్, బీమరి రాజు, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, రవి శంకర్, ఆనంద్‌గౌడ్, మహేష్ గౌడ్, పరమేష్ నాయక్, రమేష్, జహంగీర్ పాల్గొన్నారు.

మోత్కూరు : బీజేపీ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణను ఆ పార్టీ నాయకులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజూల, కన్వీనర్ మరాటి విజయలక్ష్మి, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, స్వామి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలం మైలార్‌గూడెం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను, ఆలయ ప్రాంతాలను శుభ్రం చేస్తూ, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి, సత్యనారాయణ, సేవాపక్షం మండల కన్వీనర్ ప్రసాద్ గౌడ్, మహేష్, లక్ష్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఆస్పత్రిని శుభ్రం చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

మదర్ డెయిరీ డైరెక్టర్ పదవికి నామినేషన్లు దాఖలు



యాదగిరిగుట్ట : నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేస్తున్న కొండల్‌రెడ్డి



రాజాపేట : నామినేషన్ దాఖలుచేస్తున్న భాస్కర్ గౌడ్

యాదగిరిగుట్ట : నల్లగొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల మదర్ డెయిరీ డైరెక్టర్ పదవి ఎన్నికల్లో భాగంగా ఆ పదవికి యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెంకు చెందిన పాల సంఘం చైర్మన్ మారెడ్డి కొండల్‌రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. హైదరాబాద్‌లోని మదర్‌డెయిరీ కార్యాలయంలో డైరెక్టర్ పదవికోసం నామినేషన్ వేసినట్లు కొండల్‌రెడ్డి వెల్లడించారు. మదర్ డెయిరీ డైరెక్టర్ ఎన్నికల్లో పాల రైతులంతా తనను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సట్టు తిరుమలేష్, దొంతిరి సోమిరెడ్డి, భాస్కర్‌గౌడ్, భిక్షపతి ఉన్నారు.

రాజాపేట : మదర్ డెయిరీ డైరెక్టర్ పదవికి రాజాపేట మండల కేంద్రానికి చెందిన పాల సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ తన నామినేషన్‌ను గురువారం హైయత్‌నగర్‌లోని మదర్‌డెయిరీ కేంద్రంలో దాఖలు చేశారు. గతంలో పోటీచేసినప్పుడు 103 ఓట్లు వేసి విజయం అంచువరకు తీసుకెళ్లిన పాల సంఘం చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పాల సంఘం చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

యువజన సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ యువజన సమాఖ్య 15వ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా కొడి బాలరాజ్, గౌరవ అధ్యక్షుడిగా తుమ్మ అంబదాస్, ఉపాధ్యక్షులుగా చిట్టిమల్ల ఐలయ్య, కేమ విష్ణుమూర్తి, ప్రధానకార్యదర్శిగా సకినాల నాగయ్య, సహాయకార్యదర్శులుగా పున్న యాదగిరి, మేకం పాండు, కోశాధికారిగా ఆడెపు భాస్కర్, కార్యవర్గసభ్యులుగా భోగ సత్యనారాయణ, కురివి గోవర్ధన్, గుజ్జ శ్రీనివాస్, బడుగు లక్ష్మణ్, భోగ యాదగిరి, నాగేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. అనంతరం నూతనకమిటీచే ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, దేవరాయ కుమార్, తెలంగాణ పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్రఅధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి, కర్నాటి పాండు, రుద్ర శ్రీశైలం, చిల్వేరు అశోక్ పాల్గొన్నారు.

రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నియోజకవర్గ సాధనసమితి నాయకులు

రామన్నపేట : గతంలో రద్దయిన రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని నియోజకవర్గ సాధనసమితి నాయకులు గురువారం కలెక్టర్‌ను కోరారు. ఇటీవల నియోజకవర్గ సాధన కోసం 5వేల మందితో చేపట్టిన సంతకాల సేకరణతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ప్రజల వినతిని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు డీలిమిటేషన్ కమిటీకి సిఫారసు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పోతరాజు శంకరయ్య, బొడ్డుపల్లి లింగయ్య, ఎర్ర రమేష్, వరికల్ గోపాల్, బొడ్డు శంకరయ్య, నల్ల నరేందర్, గంగాపురం యాదయ్య, కూనూరు కృష్ణ, పజల్‌బేగ్, గడ్డం యాదగిరి, నరేందర్, నర్సింహాచారి, ఎండీ ఇమామ్, గంగాపురం వెంకటయ్య ఉన్నారు.

వీధి కుక్కల పట్టివేత



భువనగిరిలో పట్టుకున్న కుక్కలు

భువనగిరిటౌన్ : పట్టణ వాసులకు వీధి కుక్కల బెడద తప్పనుంది. ఇటీవల కాలంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్న క్రమంలో మున్సిపాలిటీ అధికారులు పట్టిస్తున్నారు. వీధికుక్కల పునరుత్పత్తిని నియంత్రిస్తూ క్రమంగా వాటిసంఖ్యను తగ్గించే లక్ష్యంతో రూ.42లక్షల వ్యయం తో నిర్మించిన జంతు జనన నియంత్రణ కేంద్రం మున్సిపాలిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కేంద్రం ప్రారంభించిన వెంటనే వీధికుక్కల సంఖ్య అకస్మాత్తుగా తగ్గకపోయినప్పటికీ పునరుత్పత్తి నిలిచి క్రమంగా వాటి సంఖ్య తగ్గనుంది. అందుకోసం పట్టణంలో సంచరిస్తున్న ప్రతీ కుక్కను కేంద్రానికి తరలించి శస్త్ర చికిత్స చేసి మూడురోజుల అనంతరం పట్టుకున్న చోటే వదిలి పెడతారు. కేంద్రం నిర్వహణ బాధ్యతను ఏబీసీ ఏజెన్సీకి అప్పగించారు. ఇప్పటికి 45కుక్కలు పట్టుకున్నారు.35వార్డులు వార్డుల వారీగా కుక్కలను పట్టుకుంటున్నారు. 4వార్డు లో 12 కుక్కలు 3వార్డులో 15 కుక్కలు, కలెక్టరేట్‌లో 8 కుక్కలు, 29వ వార్డులో 10 కుక్కలు పట్టుకున్నారు.

సంక్షిప్త వార్తలు

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

యాదగిరిగుట్ట రూరల్ : బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, మహిళా కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి అన్నారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంచు ముత్తయ్య, కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారిధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ పాల్గొన్నారు.

చేనేతపై జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి

గుండాల : చేనేత నూలు, వస్త్రాలపై పెంచిన 18శాతం జీఎస్టీని పూర్తిగా ఎత్తి వేయాలని కోరుతూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, పర్సన్ ఇన్‌చార్జ్ దుడుక ఉప్పలయ్య, వంగరి రాములు, పసునూరి యాదయ్య, బొల్లం యాదగిరి, రేగోటి శ్రీనివాస్, రచ్చ సోమనారాయణ, రామచంద్రు, సురేష్, దశరథ, బాలరాజు, పోచం రాజు పాల్గొన్నారు.

చట్టాల పై అవగాహన పెంచుకోవాలి

వలిగొండ : విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మండల న్యాయ సేవా అధికార సంస్థ, రామన్నపేట లీగల్ బృందం సభ్యులు బత్తుల గణేష్ అన్నారు. గురువారం మండలంలోని లోతుకుంట గ్రామ పరిధిలో కేజీబీవీ పాఠశాలలో లీగల్ క్లినిక్ ఏర్పాటు సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : సీపీఎం మండల స్థాయి శిక్షణ తరగతులను ఈనెల 23, 24వ తేదీల్లో వలిగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు వెంకటేశం, కొండే కిష్టయ్య, నరసింహ, భిక్షపతి, లక్ష్మయ్య, మంగ బాలయ్య, వేములు నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలలో వ్యాసరచన పోటీలు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జలంధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు గురువారం అందజేశారు. పర్వతం ప్రవీణ్‌కు మంజూరైన రూ.60వేలతో పాటు మామిండ్ల రాములమ్మకు రూ.60వేలు, సుక్క సానితకు రూ.36వేల చెక్కులను డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గొడిసె భూషణ్‌గౌడ్ బాధిత కుటుంబాలకు అందజేశారు.

వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

చౌటుప్పల్ : పలు వార్డుల్లో చేపట్టిన పనులను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి గురువారం పర్యవేక్షించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పైలాన్ పార్క్‌కు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. పార్క్‌లోని గడ్డి, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. సందర్శకులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా ఉండేలా అందంగా ఉంచాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు ఆఫీసర్ కుమార్, రాఘవ,ఉన్నారు.

రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

రాజాపేట : రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోంటిస్సోరి పాఠశాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సిద్ధులు శ్రీకాంత వరుణ్ పాల్గొన్నారు.

స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

మోత్కూరు : స్వస్థ్ నారి స శక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ అశ్రిత, డాక్టర్ ఎం.సాయి రమణి, డాక్టర్ యతి రాజవల్లి, డాక్టర్ రజని రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

యాదగిరిగుట్ట : ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఎ. కృష్ణ తెలిపారు. హెల్మెట్ ధరించి యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన రహదారుల్లో గురువారం తానే స్వయంగా ద్విచక్రవాహనం నడుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుంచి బయట పడవచ్చునని వెల్లడించారు. ఎంతో మంది వాహనాదారులు హెల్మెట్ ఉన్నప్పటికీ వాటిని ధరించకుండా ప్రమాదాల భారినపడి మృతి చెందుతున్నారన్నారు. హెల్మెట్‌ను ధరించి.. ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ ఉన్నారు.

ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



వెదురు దినోత్సవంలో మేదరి సంఘం నాయకులు

భువనగిరి : జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీనివాస్, ఎలుముల భాస్కర్, తుమ్మల బుచ్చిరాములు, శంకర్, భిక్షపతి, పాల్గొన్నారు.